స్మార్ట్ మీటర్లు పైన వామపక్ష పోరు

బిట్రగుంట అక్టోబర్ 1 ప్రభాతవార్త: విద్యుత్ వినియోగదారులకు నష్టం కలిగేలా కార్పొరేట్ కంపెనీ లకు దరదత్తం చేసే ప్రభుత్వం పేద ప్రజలపైన పెను భారం మోపుతోందని సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య విమర్శించారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటును వ్యతిరేకిస్తూ వామపక్ష పోరాటం చేస్తుందన్నారు. మండల సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కార్యదర్శి సి. నరహరి తదితరులు పాల్గొన్నారు

ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను పంపిణి చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం పంపిణీ చేశారు. నెల్లూరు నగరంలోని మూలాపేట ఈఎస్ఆర్ఎం స్కూల్ సమీపంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. గతంలో ఎలక్ట్రిషన్‌గా పనిచేసి మూడు సంవత్సరాలుగా మంచానికే పరిమితమైన పక్షవాతం రోగి సిరివెళ్ల శ్రీనివాస్(62)కు రూ.15వేలు, ఒంటరి మహిళ శారద(55)కు రూ. 4వేలు పింఛన్లను పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ యొక్క మెడికల్ రిపోర్ట్ లను స్వయంగా పరిశీలించారు. అవసరమైతే ఎమ్మారై స్కాన్ తీయించాలని, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని న్యూరాలజీ డాక్టర్ ఫణికి చూపించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఇంటికి వచ్చి పింఛన్లు అందించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, సచివాలయం అధికారులు మోసిన (వెల్ఫేర్ అసిస్టెంట్), రజిని(ఎడ్యుకేషన్), తదితరులు వున్నారు.

జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు
జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్షు శుక్ల విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఓర్పు, సహనం, నిజాయితీతో జీవిస్తే ఎప్పటికైనా విజయం వరిస్తుందని విజయదశమి పండుగ అంతరార్థమని, ప్రజలందరూ విజయదశమి స్ఫూర్తితో తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆ దుర్గామాత కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండగ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు
జేసీ వెంకటేశ్వర్లు

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు విజయదశమి శుభాకాంక్షలు ,తెలియజేశారు ప్రజలందరూ ఆనందంతో విజయదశమి పండుగను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీవారి రథోత్సవ సేవలో ఎమ్మెల్యే

కోవూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త : తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 8వ రోజు బుధవారం ఉదయం రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉభయదేవేరులతో ఆశీనులైన శ్రీ మళయప్ప స్వామి వారి రథోత్సవంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింగాల్ వారితో కలిసి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రథాన్ని లాగే కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఉభయదేవేరులతో మళయప్ప స్వామిని మహోన్నత రథంపై ప్రతిష్టింపజేసి ఆలయ వీధుల్లో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నిరాజనాలు సమర్పించారు. గోవింద నామ స్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరించారు. తిరుమలలో ఈ రథోత్సవ కార్యక్రమం అన్ని విధాల ప్రసిద్ధమైందని ఈ సందర్భంగా వేదపండితులు తెలియజేశారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.

ఆర్థికంగా ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోండి
మత్స్యకారులతో సమావేశంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

బిట్రగుంట అక్టోబర్ 1 ప్రభాతవార్త : సబ్సిడీతో వచ్చే బోట్లను మత్స్యకారులు తీసుకుని ఆర్థికంగా ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ లో మత్స్యకారులతో జరిగిన సమావేశంలో రాష్ట్ర మత్స్య, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, రాష్ట్ర ఫిషరీస్ సెక్రటరీ రాం శంకర్ నాయక్ లతో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సముద్రాన్ని నమ్ముకొని రోజూ ప్రాణాలు పణంగా పెట్టి జీవనం సాగిస్తున్న మత్స్యకార సోదరుల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లే మత్స్యకారులకు కూడా అదే విధంగా ప్రయోజనం వచ్చేలా ముఖ్యమంత్రిని ఒప్పించి, కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడానికి కృషి చేస్తామన్నారు. మీరు లైసెన్సులు సక్రమంగా పొందితే ప్రభుత్వ పథకాలన్నీ మీకు అందుతాయన్నారు. సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు, రుణ సౌకర్యాలు సులభంగా లభిస్తాయని పేర్కొన్నారు. అలాగే ఆధునిక సాంకేతికతతో వచ్చిన ఈ హార్బర్లలో చిన్న జెట్టీలు ఏర్పాటు చేసి మత్స్యకారులు వలసలు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఉపాధి పొందే అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించడంలో నేను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. మీ కష్టాలను మీ పిల్లలు ఎదుర్కోకుండా చేయడమే మా సంకల్పమని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ, వ్యవసాయ శాఖ, మెరైన్ అధికారులు, స్థానిక ప్రజా పతినిధులు, మత్స్యకారులు, మత్స్యకార కాపులు పాల్గొన్నారు.

ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఆనం

నెల్లూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త-వైద్యం : రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ తమ జీవితాల్లో విజయాలు అందిపుచ్చుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. చెడుపై మంచి గెలిచిన పర్వదినం విజయదశమి అని, ప్రజలందరికి మంత్రి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా జరిగాయని, ఆ దుర్గామాత ఆశాస్సులు ప్రజలందరిపై పుష్కలంగా ఉండి, భక్తుల కోరికలు నెరవేరాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం నారాయ చంద్రబాబునాయుడుపై, రాష్ట్ర ప్రభుత్వంపై ఆ పరంజ్యోతి కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని, విజయదశమి స్ఫూర్తితో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి ఆనం చెప్పారు.

జి.ఎస్.టి.2.0 సంస్కరణలు సామాన్యుల పాలిట వరం

కోవూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త : జి.ఎస్.టి. తగ్గింపు పట్ల వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి 3 వేల రూపాయల నిత్యావసర సరుకుల కొనుగోలుపై 250 ఆదా అవుతున్నాయి. కోవూరులో జి.ఎస్.టి.2.0 ప్రయోజనాలపై ప్రజలకు వివరిస్తూ పెన్షన్ పంపిణి చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేపట్టిన జి.ఎస్.టి.2.0 సంస్కరణలు దేశ వ్యాప్తంగా ప్రజలకు దసరా కానుక లాంటిదన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . కోవూరు నియోజకవర్గ కేంద్రంలో టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తో కలిసి ఆమె బజారు వీధి తదితర ప్రాంతాలలో జి.ఎస్.టి.2.0 ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు.

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో సిఎం చంద్రబాబు నాయుడు ప్రజా రంజక పాలన అందిస్తున్నారు. జీఎస్‌టీ తగ్గింపుతో ధరలు తగ్గి ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జి.ఎస్.టి. ని నేడు 2 స్లాబులకు తీసుకు రావడం పట్ల వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, ధన్యవాదాలు తెలిపారు.

❖ నిత్యావసర సరుకులలో 47!! వస్తువులను జీఎస్టీ నుంచి మినహాయించారని 3 వేల రూపాయలకు సరుకులు కొంటే 250 వరకు రూపాయల వరకు ఆదా అవుతోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తో పలువురు వినియోగదారులు చెప్పారు. జీఎస్‌టీ తగ్గడం వల్ల స్థానికంగా వ్యాపారాలు కూడా బాగున్నాయని వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలు ఉపయోగించే సబ్బు, షాంపూలు, బ్రష్, పేస్ట్, చీపురు, పప్పు, ఉప్పు, పాలు, పుస్తకాలు పెన్నులు, పెన్సిల్లు వంటి నిత్యావసరాలపై పన్ను మినహాయింపుతో ప్రతి కుటుంబానికి నెలకు 5 వేల వరకు పొదుపు అవుతుందన్నారు.

❖ టీవీలు, ఏసీలు, కంప్యూటర్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు కార్లు, బైక్స్ ధరలు కూడా భారీగా తగ్గనున్నాయి.

ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెంది ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుందన్నారు.

❖ గతంలో 2 లక్షలు ఆదాయం ఉన్నా ఆదాయ పన్ను విధించేపరిస్థితి, నేడు సంవత్సరానికి 12 లక్షల ఆదాయం ఉన్నా ఇన్కమ్ టాక్స్ లేదన్నారు. ఓ వైపు రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు మరో వైపు సూపర్ సిక్స్ లాంటి సంక్షేమ పథకాలతో సీఎం చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు సర్పంచ్ ఏకశిరి విజయ, ఎంపీపీ తుమ్మల పార్వతి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడులతో పాటు కొడవలూరు,విడవలూరు బుచ్చిరెడ్డిపాలెంమండలాల టిడిపి అధ్యక్షులు నాపావెంకటేశ్వర్లనాయుడు,వేటూరిశ్రీహరిరెడ్డి,బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది నిబద్ధతతో పనిచేయండి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- డిఎస్సీలో ఉద్యోగాలు సాధించిన బీసీ స్టడీ సర్కిల్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 1, ప్రభతవార్త రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మెగా డిఎస్సీ 2025లో ఉద్యోగాలు సాధించిన బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అభినందించారు. బుధవారం ఉదయం కలెక్టరు వారి చాంబర్‌లో మెగాడిఎస్సీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామక పత్రాలను, మెమొంటోలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్‌లో ప్రభుత్వం అందించిన కోచింగ్‌ను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులతో ఉపాధ్యాయ కొలువులు సాధించిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని, ఈ అవకాశం అందరికి రాదని, ఉద్యోగంలో నిబద్ధతతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్‌కు మంచి బాటలు వేయాలని సూచించారు. నెల్లూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీసీ స్టడీ సర్కిల్‌లో అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చారు. రెండునెలల శిక్షణా కాలంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే పాఠ్యాంశాల బోధనతో పాటు ఆన్‌లైన్ తరగతులను కూడా నిర్వహించారు. సుమారు 300మందికి పైగా అభ్యర్థులకు శిక్షణ ఇవ్వగా 20మంది విద్యార్థులు మెగా డిఎస్సీలో ఉద్యోగాలు పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ వంశీకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిలిచే విజయదశమి పర్వదినం ప్రజలందరికీ శుభాలు కలిగించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకర్షించారు. నెల్లూరు జిల్లా ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు. విజయదశమి పండుగ అంటేనే అసత్యం మీద సత్యం, ఆదర్మం మీద ధర్మం, అజ్ఞానం మీద జ్ఞానం, చెడుపై మంచి సాధించే విజయానికి సంకేతమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నెల్లూరు జిల్లా, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పై అమ్మ దయ మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాలలో ధైర్యం, ధర్మం, నిజాయితీ, మానవత్వం ఎల్లప్పుడూ వెల్లివిరియాలని ఆయన అన్నారు. ప్రతి ఇల్లు ఆనందం, సౌభాగ్యం, ఆరోగ్యం, ఐశ్వర్యంతో తులతూగాలని కోరారు.

దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ

నెల్లూరు, అక్టోబర్ 1, ప్రభతవార్త - వైద్యం జిల్లా, రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర పట్టణ, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా దసరా పండుగ నిర్వహించుకుంటారని మంత్రి నారాయణ తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారాయణ, సతీమణి రమాదేవి చెప్పారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి సందర్భంగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.

పెన్షన్ పంపిణీలో కూటమి ప్రభుత్వం కొత్త చరిత్ర
ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

వెంకటాచలం అక్టోబర్ 1, ప్రభాతవార్త: రాష్ట్రంతో పోల్చిచూసినా అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ పింఛన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం కొత్త చరిత్ర జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి తగ్గిన ఖర్చు అవినీతిలో మునిగితేలిన అక్రమార్కులు కారుకూతలతో కాలక్షేపమా సర్వేపల్లిలో చేసిన దోపిడీపై రాయాలంటే ఒక పుస్తకం కూడా సరిపోదు 204 రోజులు కనిపించకుండాపోయిన వ్యక్తి కూడా మా గురించి మాట్లాడటమా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంకటాచలం మండలం ఎర్రగుంట, ఇడిమేపల్లి, తోటపల్లి గూడూరు మండలంలోని సౌత్ ఆములూరులో లీలిది, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన సోమిరెడ్డి మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్ వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛన్లు అందించడం దేశంలోనే ఒక చరిత్ర తెలంగాణంలో రూ.2016, మహారాష్ట్రలో రూ,1000. కర్ణాటకలో రూ.600 మాత్రమే పింఛన్ అందిస్తున్నారు ఈ రాష్ట్రాలన్నీ ఏ రకంగా చూసినా ఏపీ కన్నా ఆర్థికంగా బలమైనవే ఐటీ, ఆర్థిక రాజధానులను కలిగిన రాష్ట్రాలు కూడా ఏపీ కంటే చాలా తక్కువ పింఛన్ ఇస్తున్నాయి పింఛన్ల కోసం ఏపీ ఏడాదికి రూ,32143 కోట్లు ఖర్చుపెడుతుండగా తెలంగాణ రూ.8179 కోట్లు ఖర్చు చేస్తోంది 11.23 కోట్ల జనాభా కలిగిన మహారాష్ట్ర పింఛన్ల కోసం ఏడాదికి 3841 కోట్లు ఖర్చు పెడుతోంది. మన రాష్ట్రంలో 4.93 కోట్ల జనాభాకు 32143 కోట్లు పంపిణీ చేస్తున్నాంమహారాష్ట్ర కంటే ఏపీ తొమ్మిది రెట్లు ఎక్కువ పేదల పింఛన్ల కోసం ఖర్చుచేస్తున్నాం పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పింఛన్ విషయంలో రాజీ లేకుండా ముందుకు సాగుతున్నారుజీఎస్టీ సంస్కరణలతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు భారీ ప్రయోజనాలను కల్పించారు మందులపై 12 శాతంగా ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలగించారు. కిరాణా సరుకుల సామగ్రిపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు దుస్తులు, పాదరక్షలపైనా 7 ఏడు శాతం జీఎస్టీ తగ్గిపోయిందిహెల్త్ అండ్ లైఫ్ ఇన్సూరెన్సూలపై 18 శాతంపై ఉన్న జీఎస్టీని పూర్తిగా ఉపసంహరించుకున్నారు ట్రాక్టర్ పై రూ.70 వేలు, చిన్న కారుపైనా రూ.70 వేలు నుంచి రూ.1 లక్షకు పైగా ధర తగ్గిపోయిందిటీవీలు, ఏసీలపైనా రూ. 3 వేలు వరకు ధర తగ్గిపోయింది మోటారు సైకిళ్లు, స్కూటర్లపైనా 8 వేల వరకు భారం తగ్గిందిప్రతి కుటుంబానికి నెలకు రూ.5 వేలు నుంచి రూ.10 వేలు వరకు ఖర్చు తగ్గిన పరిస్థితిని చూస్తున్నాం అధికారంలో ఉన్నప్పుడు అన్ని వ్యవస్థలను అవినీతిమయం చేసిన వైసీపీ నాయకులు ఇపుడు నీతి వ్యాఖ్యాలు వల్లిస్తున్నారు

అభివృద్ధి పనులపై ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ నగరాభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 13వ డివిజన్ పాత మిట్ట పాలెం, యనమల వారి దిన్నె, బలిజ పాలెం ప్రాం తాలలో ని ప్రజాపార్కుల లో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పార్కులలో అన్ని మౌలిక వస్తువులను నిర్దేశించిన సమయంలోపు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, పబ్లిక్ హెల్త్ విభాగం రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రనిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన మౌలిక వసతులను తనిఖీ నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మైపాడు గేటు ప్రాంతంలోని జల పుష్ప భవన్ ఫిష్ మార్కెట్ ప్రాంగణాన్ని బుధవారం తనిఖీ చేశారు. మార్కెట్లో ఏర్పాటు చేస్తున్న నూతన మౌలిక వసతులను కమిషనర్ పరిశీలించి, నిర్మాణ పనులను నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ. ఈ అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీలో కమిషనర్ వై. ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 1,ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 13వ డివిజన్ బలిజ పాలెం ప్రాంతంలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లను బుధవారం పంపిణీ చేశారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో వార్డు సచివాలయ కార్యదర్శులు లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పెన్షన్లను 100 పంపిణీ చేయాలని కమిషనర్ ఆదేశించారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, అక్టోబరు 1, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 20398 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 72.736టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 100, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం99.862మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

ప్రతి నెల రాష్ట్రంలో ఒకటో తేదిన పెన్షన్ల పండుగ

బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త ప్రతి నెల రాష్ట్రం లో ఒకటో తేదిన పెన్షన్ల పండుగ రోజు అని మున్సి పల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజా కొనియాడారు. 4,5, 7,8,9 ,10,13,18 వవార్డులలో పెన్షన్లు పంపీణి చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతు కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఆదేశాల మేరకు పెన్షన్లు పంపీణి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామిలు ప్రకారం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పించన్లు పెంచి వృద్దులకు 4 వేలు వికలాంగులకు 6 వేలు మంచానికి పరిమితమైన వికలాంగులకు 15 వేలు అందిస్తామని తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ ఇచ్చిన ఘటన కూటమి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణా,జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, నగర ఉపాధ్యక్షులు యరటపల్లి శివకుమార్‌రెడ్డి, ఉపాధ్యాక్షురాలు పఠాన్ నస్రీన్, బెళ్ళం మల్లారెడ్డి, రాచూరి సత్యం, పుట్టా లక్ష్మీకాంతమ్మ, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, సుబాన్,మైనార్టీనాయకులు ఫర్వీన్,పఠాన్ మహబూభాషా, దొడ్ల కోదండరామిరెడ్డి, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ నియామకాల ద్వారా సీఎం మాట నిలబెట్టుకున్నారు

కోవూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త : గత వైసీపీ కాలంలో ఒక్క ఉపాధ్యాయ నియామకం జరగలేదు. 1994 నుంచి 2025 వరకు 14 డీఎస్సీల ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే. పవిత్ర ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని కాపాడండి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడ మే కాక, ఉపాధ్యాయ నియామకాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన చంద్రబాబు నా యుడుకి ధన్యవాదాలు ఎమ్మెల్యే మెగా డిఎస్సి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఎన్నికలకు ముందు యిచ్చిన హామీని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టగానే మెగా తొలిసంతకం చేసి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారన్నారు ఎమ్మెల్యే కోవూరు నియోజకవర్గంలో డీఎస్సీ నియామకాల ద్వారా ఉపాధ్యా యులుగా ఎంపికైన 66 మందిని టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తో కలిసి ఆమె ఘనంగా సన్మా నించారు. కోవూరు ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల 941 మంది ఉపాధ్యాయులుగా ఎంపికైతే కోవూరు నియోజకవర్గం నుంచి 66 మంది కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు. కేవలం 150 రోజులలోనే దీఖీది ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేలా చొరవ చూపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని అభినందించారు. 1994 నుంచి 2025 వరకు గత 31సంవత్సరాల్లో 14 డీఎస్సీలను ప్రకటించడం ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు. అయిదేళ్ల పాలనలో గత ప్రభు త్వం ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీచేయలేదన్నారు. దీఖీది పై చిత్తశుద్ధితో ఉన్న మంత్రి లోకేష్ అధికా రులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ విజయవంతంగా ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయ్యేలా చేశారన్నారు. కార్పొరేట్ విద్యా రంగంతో పోటీ పడేలా ప్రభుత్వ విద్యా రంగాన్ని తీర్చిదిద్దాలన్న ఏకైక లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. విద్యా వ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచుతూనే వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గార్లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియ చేశారు. ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా గౌరవ ప్రదమైన వృత్తి అని అందుకే పెద్దలు "గురు బ్రహ్మ.! గురు విష్ణు.!! గురు దేవో మహేశ్వరహ.!!! గురు సాక్షాత్ పరబ్రహ్మ.!!!!" అంటూ గురువును బ్రహ్మతో పోల్చారన్నారు. కేవలం పాఠ్య పుస్తకాల్లోని పాఠాలే కాకుండా విద్యార్థులకు విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన చేసి"గురువు" అన్న పవిత్ర పదానికి సార్థకత చేకూర్చాలని సూచించారు. ఒక విద్యార్థి ప్రయోజకుడై ఎదగడానికి ప్రేరణగా నిలిచేది గురువులేనన్నారు. డీఎస్సీ నియామకాల ద్వారా కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారిని అభినందించారు. కోవూరు ఎంపీడీఓ శ్రీహరి, ఎంఇఒ శ్రీహరి, తెలుగు దేశం జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ యాకసిరి విజయ, ఎంపీపీ తుమ్మల పార్వతి మరియు టిడిపి నాయకులు ఇంత మల్లారెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు నిరుపమానం

కోవూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త : గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివని గ్రామ సర్పంచ్ వై. విజయ తెలిపారు. కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం గ్రామ పంచాయతీ నిధులతో పారిశుధ్య కార్మికులందరికీ రెండు జతల బట్టలు, టవళ్లు, కొబ్బరినూనె, సబ్బులు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు ఎంతచేసినా తక్కువే అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పారిశుధ్య కార్మికులకు ఈ విధమైన కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ వార్డు సభ్యులు గాదిరాజు అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావులు పలు సూచనలు చేశారు. పంచాయతీ మేస్త్రి తిరుపతయ్య, పంచాయతీ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు ఉన్నారు

జీఎస్‌టీ 2.0 వలన రైతాంగానికి ఎన్నో ఉపయోగాలు

కోవూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్‌టీ 2.0 పేద, మధ్య తరగతి వర్గాలకు వ్యవసాయ విద్యా వ్యాపార రంగాలకు ఎంతగానో ఉపయోగపడతాయని జీఎస్‌టీ 2.0కోవూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి , పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్ తెలిపారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణం నుంచి బజార్ సెంటర్ వరకు జీఎస్‌టీపై ట్రాక్టర్లతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్‌టీ సూపర్ సేవింగ్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, ప్రస్తుతం 18 శాతం ఉన్న జీఎస్‌టీని 5 శాతంకు తగ్గించి పేద, మధ్య తరగతి కుటుంబాలకు అన్ని సదుపాయాలు అందే విధంగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నెల్లూరు, ఒంగోలు జిల్లాల వాణిజ్య శాఖ జాయింట్ కమిషనర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ల్యాండ్ చేసిన జీఎస్‌టీ 2.0 వలన సుమారు 300 వస్తువలపైన రేట్లు తగ్గడం జరిగిందన్నారు. రైతులకు , రైతాంగ సెక్టార్లకు ఏదైతే జీఎస్‌టీ ఉందో వాటిపై రేట్లు బాగా తగ్గాయన్నారు. అక్టోబర్ 20వ తేది వరకు జీఎస్‌టీ 2.0పై రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, మండల వ్యవసాయాధికారిణి రజని, గ్రామ వ్యవసాయ సహాయకులు, పశు సహాయకులు , రైతులు ఉన్నారు.

వాల్మీకి రామాయణం

కోవూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో దసరా మహోత్సవాల సందర్భంగా శ్రీమద్‌రామాయణ ప్రవచన కార్యక్రమాలను ఆశ్రమ పండితులు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముని పట్టాభిషేకం సందర్భంగా వశిష్ట మహర్షి రత్నమణిమయమైన కిరీటాన్ని రామునికి అలంకరించి సాంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా పట్టాభిషేక కార్యక్రమాన్ని పూర్తి చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రజల అపవాదాలను విని శ్రీరామచంద్రుడు సీతను గంగా నది తీరాన వదిలి రమ్మని సోదరుడు లక్ష్మణుడిని పంపడం జరిగిందన్నారు. సీతా మహాదేవి వాల్మీకి రక్షణలో లవకుశలు అనే ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చిందన్నారు. వాల్మీకి మహర్షి ద్వారా సీతా మహాదేవి పరమ పవిత్రురాలు అని ఈ సందర్భంగా ఆస్థాన పండితులు భక్తులకు తెలియజేశారు. ఇటువంటి రామాయణ ప్రవచనాన్ని ప్రతి ఒక్కరూ విని పూర్తిగా ఆస్వాదించుకోవాలని ఈ సందర్భంగా సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థ స్వామి భక్తులకు తెలిపారు. ఈ సందర్భంగా సంపూర్ణ వాల్మీకి రామాయణ ఆడియో కర్త అయిన అవధాని కోట రాజశేఖర్‌ను ఆశ్రమ పండితులు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావులను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఉత్తర పీఠాధిపతులు శ్రీ రామకృష్ణ, శ్రీ రామ తీర్థ స్వామి, శ్రీ పురుషోత్తమ తీర్థ స్వామి, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

సూపర్ సిక్స్ సూపర్ హిట్ పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

కోవూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని రాష్ట్ర ప్రజలు మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గమళ్ల పాలెం, తదితర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం పించన్ల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి పింఛన్లు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ప్రతిపక్ష పార్టీ లేనిపోని అవాకులు చవాకులు మాట్లాడుతుందని అది మంచి పద్ధతి కాదన్నారు. ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ఆటో కార్మికులు 15 వేల రూపాయలను వారి వారి ఖాతాలో వేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం ప్రతిపక్ష పార్టీకి తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి,సీడీపీవో శారద, డిప్యూటీ తహసీల్దార్ బషీర్, ఏపీఎం సుబ్బరాజు, పడుగుపాడు సొసైటీ చైర్మన్ నాగారెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, గ్రామ సర్పంచ్‌లు విజయ, అమరావతి, పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, తాడిపర్తి విజయారెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, పిచ్చిక మధుసూదన్‌రావు, బెల్లంకొండ విజయ్‌కుమార్, గుత్తి వెంకయ్య, చింతలపూడి పెంచలయ్య, పురుషోత్తం , శ్రీనివాసులు, దాసరి మురళి, శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, కూటమి నేతలు పోలిశెట్టి సుబ్బారావు, సీహెచ్ శ్రీనివాసులు రెడ్డి, అల్తాఫ్, గాదిరాజు చక్రవర్తి, శ్రీహరి,, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సీహెచ్ పెంచలయ్య, సీహెచ్ చిన్నయ్య, డి. శ్రీనివాసులు నాయుడు, వి. రాధాకృష్ణ, సూరిశెట్టి శ్రీనివాసులు, బత్తల రమేష్ యాదవ్, మసూద్, ఫిరోజ్ టవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యంత్రాలపై జిఎస్‌టి తగ్గుదల గురించి ప్రజలకు అవగాహన

మనుబోలు అక్టోబర్ 1 ప్రభాతవార్త వ్యవసాయ అనుబంధ రంగాలకు ఉపయోగించే వ్యవసాయ యంత్రాలపై జిఎస్‌టిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 12 శాతం ఉన్నవాటిని 5 శాతం తగ్గించాయి అనే కార్యక్రమాన్ని ఎంపిడిఒ కార్యాలయం వద్దనుండి ర్యాలీగా నిర్వహించారు. దీని ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గిడబ్బులు ఆదా చేసుకోవచ్చునని అన్నారు. అనంతరం రైతులకు అవగాహన కోసం ట్రాక్టర్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ జలజాక్షి ఏంఏఒ వెంకటకృష్ణయ్య, టిడిపి మండలాధ్యక్షులు రామకృష్ణయ్య,. సాని వెంకటరమణయ్య, శివుడు రాజాగౌడ్, కలికి వేణురెడ్డి పచ్చిపాల రామిరెడ్డి, దండు చంద్రశేఖర్‌రెడ్డి, రాయపాటి కిరణ్‌కుమార్, మారంరెడ్డి రమణారెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్ నెల సందర్భంగా నారాయణలో ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు

నెల్లూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త –వైద్యం రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా నారాయణ హాస్పిటల్‌లో ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షల ప్యాకేజీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రావులపల్లి హరీష్ మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని క్యాన్సర్ వైద్య నిపుణులు సూచించిన పరీక్షలపై రాయితీ ఇస్తున్నామని, ఈ అవకాశం అక్టోబర్1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఉంటుందని, దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నారాయణ హాస్పిటల్ సర్జికల్ అంకాలజిస్టు డాక్టర్ మనోభిరామ్ మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా స్టేజ్ -1లో ఉన్న క్యాన్సర్లకు సర్జరీ ద్వారా నయం చేసుకోవచ్చని ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను త్వరగా గుర్తించగలిగితే నయం చేసుకునేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అనంతరం కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్టు డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ బ్రెస్ట్ క్యాన్సర్‌ను కొంత వరకు నివారించుకోవచ్చని, రొమ్ములో గడ్డలు తగిలేంత వరకు కాకుండా ముందుగానే చేయించుకునే పరీక్షలను స్క్రీనింగ్ పరీక్షలు అంటారని, 40 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ రెండు సంవత్సరాలకు ఒక సారి 50 ఏళ్లు పైబడిన మహిళలు ప్రతి ఏటా ఈ పరీక్షలు చేయించుకోవాలని, వంశ పారంపర్యంగా క్యాన్సర్ ఉంటే ఇంకా ముందుగానే చేయించుకుంటే మంచిదని, ముఖ్యంగా మహిళలు ప్రతి నెల బ్రెస్ట్‌కు సంబంధించి స్వీయ పరీక్ష చేసుకోవాలని, అలాగే హెల్తీ లైఫ్ స్టైల్ అలవటు చేసుకోవాలని, అలాగే ప్రతి ఏటా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా రొమ్ము క్యాన్సర్ భారిన పడకుండా జాగ్రత్తపడవచ్చన్నారు. అనంతరం సీనియర్ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్టు డాక్టర్ గురు సాయి రత్న ప్రియ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కువగా ఉన్న క్యాన్సర్లలో మొదటగా రొమ్ము క్యాన్సర్ తర్వాత గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్లు ఉన్నాయన్నారు. చేతికి తగలదని గడ్డలను కూడా మమోగ్రామ్ పరీక్ష ద్వారా గుర్తించవచ్చునని, పాశ్చాత్య దేశాలకు మనకు ఒక వ్యత్యాసం ఉందని, పాశ్చాత్య దేశాలలో కేవలం 25 శాతం మందికి మాత్రమే క్యాన్సర్ చివరి దశలో గుర్తించడం జరుగుతుందని, అయితే మన దేశంలో అవగాహన ఎక్కువగా లేకపో వడం వలన 74 శాతం మంది చివరి స్టేజీలో క్యాన్సర్ గురించి తెలుసుకోవడం జరుగుతుందని, ఈ దశలో నయమయ్యే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. అందువలన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నారాయణ హాస్పిటల్ ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగం నుండి తిరుమలకు పాదయాత్ర

సంగం అక్టోబర్ 1 ప్రభాతవార్త సంగం నుండి తిరుమలకు పాదయాత్రగా తరలి వెళ్లిన సుమారు 70 మంది భక్తులకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బాణాశ్రీనివాసులురెడ్డి,సీనియర్ నాయకులు కర్నాటిరవీంద్రరెడ్డి జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. మాట్లాడుతు కాలి నడకన తిరుపతి వెళ్ళడం ఒక ప్రత్యేక అనుభవం అని అన్నారు.

కలిగిరి చెరువుకు నీరురాకుండా వాగుకు అడ్డుగా మట్టివేశారు

కలిగిరి, అక్టోబరు 1, ప్రభాతవార్త : కలిగిరి పెద్దచెరువుకు జీవనాధారమైన వంక(వాగు)కు సోమశిల ఉత్తరకాల్వ పనిచేసే శిబ్బంది మట్టితో పూడ్చివేశారని కలిగిరి పెద్దచెరువు ఆయకట్టు అధ్యక్షులు నిశ్శంకర రామయ్య తెలిపారు. బుదవారం కలిగిరి మండల టిడిపి అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు చీమల తాతయ్య ఆధ్వర్యంలో పెద్దచెరువు వచ్చేనీటివనరు పెద్ద వరవను సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కలిగిరి పెద్దచెరువుకు ఆయువుపట్టు ఈ పెద్దవరవ వాగుఅన్నారు. ఈ వాగు సుమారు 4కిలో మీటర్ల దూరం నుండి వర్షపునీరు పారి చెరువుకు వస్తుందన్నారు. అయితే వాగుకు అడ్డంగా సోమశిల ఉత్తరకాల్వ పారుతుందన్నారు. అందువల్ల కాలువపై అప్పట్లో ఉత్తరకాల్వ అధికారులు వరవకు వంతెన నిర్మించారన్నారు. దీనివల్ల పైప్రాంతాలలో పడిన వర్షపు నీరు చెరువుకు చేరేదన్నారు. కానీ ఇటీవలఉత్తర కాలువ ఆదునీకరణ పనులు జరుగుతున్న క్రమంలో వరవకు అడ్డుగా మట్టివేయడం జరిగిందన్నారు. దీనివల్ల చెరువుకు నీరుపార దని నీరు లేక రైతులు ఇబ్బందులు పడతామన్నారు. ఇదేవిషయం ఇరిగేష్ అదికారుల దృష్టికి తీసెళ్లడం జరిగిదని తక్షణమే వరవకు అడ్డుగా వేసిన మట్టిని తొలగించి వానలు పడినప్పుడు వర్షపునీరు సజావుగా చెరువుకు చేరేవిదంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఇదేవిషయమై సంభందిత నీటిపారుదలశాఖ ఎఇని వివరణ కోరగా తాను కూడా మట్టివేసిన ప్రాంతాన్ని సందర్సించడం జరిగిందన్నారు. అయితే ఉత్తరకాల్వ అధికారులుకూడా అక్కడ సమస్యలేకుండా చూసామి చెప్పడం జరిగిందన్నారు. అయినా రైతుల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని మరలా ఉత్తరకాల్వ అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి రైతు లకు న్యాయం జరిగేవిదంగా కృషిచేస్తామన్నారు. అదేక్రమంలో కలిగిరి రైతులకు పొలాల్లోకి వెళ్లే రహదారి ఏర్పాటు అసంపూర్తిగా మిగిలి ఉన్నదున బుదవారం రెవిన్యూ అధికారులతో పరిశీలించడం జరిగిందని త్వరలో పొలాలకు రోడ్డు ఏర్పాటుపనులుమొదలు పెడతామని ఎఇశ్రీనాద్ ప్రభాతవార్తకు తెలిపారు.

ఎమ్మెల్యేని కలిసిన విద్యుత్ ఎస్ ఈ రాఘవేంద్రం

కావలి, అక్టోబర్ 1, ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే. రాఘవేంద్రం ఎమ్మెల్యేనివారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేయను అందజేయడం జరిగింది.కావలి నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అంతరాయం లేని విద్యుత్ అందించేందు కు కృషి చేయాలని, ఆర్ డిఎస్స్కీమ్‌లో జరుగుతున్న పనులను పర్యవేక్షిం చాలని ఎమ్మెల్యే కోరారు. విద్యుత్ శాఖది.ఈ బెనర్జీ , ఏ.డి.ఈ రవికుమార్,ఏఈలు శ్రీనివాసు రెడ్డి, వసంత కుమార్,నాగార్జున మరియు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో పెన్షన్ల పంపిణీ

కావలి, అక్టోబర్ 1, ప్రభాతవార్త: కావాలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ,మోర్లవారిపాలెం గ్రామం నందు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మోర్ల సురేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.మూడు వేల రూపాయల పెన్షన్ నుండి ఒకేసారి నాలుగు వేల రూ పాయలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన దినోత్సవం సందర్భంగా ఎన్.సి.సి కాడెట్స్ ర్యాలీ

కావలి, అక్టోబర్ 1, ప్రభాతవార్త: కావలి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా బుధవారం 2కె వాక్ ఫర్ బ్లడ్ కార్యక్రమం బి.పి.యస్ సెంటర్ నుండి ఆర్.డి.ఓ ఆఫీస్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్. సి.సి 10 ఆంధ్ర నావెల్ యూనిట్ భాగస్వామి గా ర్యాలీ లో పాల్గొనడం జరిగింది. ఎన్.సి.సి కాడెట్స్ రక్త దానం చెయ్యండి, అన్ని దానానాలలోకి రక్త దానం మిన్న అని ర్యాలీ లో నినదించి ప్రజలకు అవగాహన కలిపించే ప్రయత్నం చేయడం జరిగింది. ఎన్.సి.సి నావెల్ యూనిట్ థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడారు ఈ ర్యాలీలో భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందని, ప్రజలలో రక్తదానం పట్ల అపోహలు తొలగించి, విరివిగా రక్తదానం చెయ్యడం ద్వారా అనేక మంది ప్రాణాలు కాపాడవచ్చు అని ప్రజలకు తెలియచేసే ప్రయత్నం చేశామని తెలియజేశారు.

విశ్రాంత అధ్యాపకులు ప్రసాద్ రావుకు ఘన సత్కారం

కావలి, అక్టోబర్ 1, ప్రభాతవార్త: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు కావలి ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో డెభైఐదు వసంతాలు పూర్తి చేసుకున్న వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. అందులో భాగంగా రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత లెక్చరర్, సామాజిక సేవా తత్పరులు ఎంవి ఎన్ ప్రసాద్ రావును దుశ్శాల వాలతోఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికార ఎస్.కె.బాష పాల్గొని మాట్లాడారు ప్రసాద్ రావు గతంలో ఉద్యోగ బాధ్యతలను క్రమశిక్షణతో అంకితభావముతోనిర్వహించి అందరి మన్ననలు పొందారని తెలియజే శారు.ఉద్యగ విరమణతరువాత,వారి సతీమణి స్వర్గీయ రత్నమ్మ పేరుమీద ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఎల్డర్స్ క్లబ్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పాల్గొన్నారు

సకల విజయాలను అందించే పండుగ విజయదశమి

- దసరా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా - ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 1, ప్రభాతవార్త జీవితంలో అజ్ఞానం మీద జ్ఞానం, అహంకారం మీద వినయం, చెడుపై మంచి గెలుస్తుందనేందుకు నిదర్శనం విజయ దశమి అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. విజయదశమి

జిల్లా ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు

జెడ్పీచైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

నెల్లూరు కలెక్టరేట్,అక్టోబర్ 1,ప్రభాతవార్త విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ మాట్లాడుతూ మాతృస్వరూపిణి, శక్తిస్వ రూపిణి, సర్వ కోరికలను తీర్చే చల్లని తల్లిదుర్గా దేవి కృపతో అందరూ ఆయు రారో గ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానని విజయదశమి శుభ దినం మీ జీవితాలలో విజయానికి సంకేతంగా నిలవాలని ఆశిస్తూ మీకు, మీకుటుంబసభ్యులకు విజయదశమి పర్వదిన శుభా కాంక్షలుతెలియచేస్తూ ఆనంఅరుణామ్మ తెలియ జేశారు.

ఘనంగా నేషనల్ బ్లడ్ డొనేషన్ డే

ఆత్మకూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త : ఆత్మకూరు జిల్లా హాస్పెటల్ బ్లడ్ సెంటర్‌లో బుధవారం నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే కార్యక్రమాన్ని జిల్లా హాస్పెటల్ మెడికల్ సూపర్నెంట్ శేషారత్నం ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వ హించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరూ ఏడాదికి మూడుసార్లు రక్తం దానం చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి రక్తదానం చేయడంతోపాటు రక్తదానాన్ని ప్రోత్సహించాలని కోరారు.కొందరు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఎం చాన్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,స్టాఫ్‌నర్స్ మహజ్ఞ, ఊహా, రామయ్య, రహీం, రవి పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీలో టిడిపి నాయకులు జిలానీబాషా

అనుమసముద్రంపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌ను 1వ తేదీ కూటమి నా యకులు, సచివాలయ సిబ్బందిఅట్టహాసంగా ప్రారంభించి లబ్ధి దారుల ఇంటింటికి వెళ్ళి ప్రతి లబ్ధిదారునికి నేరుగా పెన్షన్ నగదును అందజేశారు. అందులో భాగంగా మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో స్థానిక సర్పంచ్ భర్త , టిడిపి మైనార్టీ నాయకులు షేక్ జిలానీబాషా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులకు పెన్ష న్లు అందజేశారు. ఈకార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు షేక్ ఖాదర్‌వలి, పంచాయతీ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి బాదుల్లా, టిడిపఇ నాయకులు షేక్ అమీర్జాన్, షేక్ ఖలీల్, పఠాన్ ఖలీల్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది నిరసన

అనుమసముద్రంపేట, అక్టోబరు 1, ప్రభాతవార్త : ఎపి విలేజ్ వార్డ్ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసి యే షన్ పిలుపుమేరకు బుధవారం మధ్యాహ్నం భో జన విరామసమయంలో ఏఎస్‌పేట మండలంలోని సచి వాలయ సిబ్బంది ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఈసందర్భంగా సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకుడు షేక్ ఖాదర్‌వలి మాట్లాడుతూ తమ సున్నితమైన సమస్యలను పరిష్కరించాలని, వాలంటీర్‌ల విధులైన ఇంటింటి సర్వేల నఉండి తమకు విముక్తి కల్పించాలని, నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, ప్రొబేషనరీ సమయంలో రావాల్సిన బకాయిలు చెల్లించాలని, 6సంవత్సరాలు ఒకే పోస్టులో సర్వీసు పూర్తిచేసిన వారికి స్పెషల్ ఇంక్రి మెంట్ మంజూరు చేయాలని, ఏ శాఖల ఉద్యోగులను వారి మాతృశాఖలో విలీనం చేయాలని, అర్హతకి తగిన ప్రమోషన్ చానెల్‌క్రియేట్ చేసి సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించాలని వారు కోరారు. తాము చేస్తున్న ఈ నిరసన కార్యక్రమం కేవలం తమ సమస్యల పరిష్కారంకోసమేనని ప్రభుత్వం పై తమకు ఎలాం టి వ్యతిరేకత లేదని , తాము తమ విధులు నిర్వహిస్తూ తమ భోజన విరామసమయంలో నిరసన చేపట్టా మన్నారు. తర్వాత కార్యాచరణ రాష్ట్ర జెఎసి నిర్ణయం మేరకు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జెఎసి నాయకులు రఘు, శేఖర్, షరీఫ్, దేవ, శివ, అస్గర్, ఏడుకొండలు, మస్తాన్,యస్దాని, సర్తాజ్,ప్రవీణ్, సలీం , మండలంలోని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ పాత కాలువ కట్ట ప్రాం తంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొ న్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ప్ర జలు ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండూ రెండు కళ్ళులా సాగుతున్నాయి అన్నారు. చెప్పినమాటకి కట్టుబడి ఉండే వ్యక్తి చంద్రబాబు నాయుడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెన్షన్‌ల నగదు పెంచిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుదే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉం డాలని తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు సుధీర్, సునీల్, రఘురామి రెడ్డి, పెంచలయ్య, రాజా, రాజేష్, శ్రీనివాసులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

నెల్లూరు రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 65 మందికి 38 లక్షల రూపా యల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రభుత్వం ద్వారా సహాయం అందుకున్న లబ్ధిదారులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్థిక స్తోమత లేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవినిలా నిలుస్తోంది అన్నారు. ఆర్థిక పరిస్థితి బాగోలేక ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్న వారికి, రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు చేస్తున్నారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు.

ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు: ఎమ్మెల్సీ

నెల్లూరు రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త మాతృ స్వరూపిణి శక్తి స్వరూపిణి సకల కోర్కెలు తీర్చే చల్లని తల్లి దుర్గాదేవి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలగజేయాలని, మీలోని మంచితనం చెడుపై విజయం సాధించాలని దుర్గామాతను కోరు కుంటున్నట్లు, ఈ విజయదశమి పండుగ మీకు అన్ని విజయాలను చేకూరుస్తూ మీరు కోరుకున్నవన్నీ నెరవేరాలని కోరుకుంటూ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రజ లందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు. ముఖ్యంగా నెల్లూరు నగర నియోజ కవర్గ ప్రజలు ఈ విజయదశమి పండుగను మరింత సంతోషంగా జరుపుకోవాలని నగర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- ఆకాంక్షించిన మంత్రి నారాయణ,సతీమణి రమాదేవి

నెల్లూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త -వైద్యం దుర్గాదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నెల్లూరులో వైభవంగా జరుగుతు న్నాయి. ఇందులో భాగంగా నెల్లూరు నగరంలోని పణతులవారి వీధిలో ఉన్నటువంటి మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంతో పాటు మూలపేటలో వెలసి ఉన్న ఇరుకళల పరమేశ్వరి ఆలయం, శివాలయం, రాజేంద్రనగర్లో వెలసి ఉన్న మహాలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవికి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రమాదేవి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిం చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరిపై ఆఅమ్మవారి కరుణకటాక్షాలు ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో పాడి పంటలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. టీడీపీ నేతలతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవల్లో మాలేపాటి దంపతులు

వింజమూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా వింజమూరులోని ప్రసన్నరెడ్డి నగర్ నందు వేంచేసి యున్న శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే అమ్మవారి శరన్నవ రాత్రులలో భాగంగా బుధవారం అమ్మవారు మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. నేతాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గురజాల గోపి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య పద్మజ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు. ఆలయ అర్చకులు అల్లూరి శివప్రసా ద్‌శర్మ చైతన్య దంపతులను ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. పూజా కార్యక్రమాలను జరిపించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ కర్రకల మాలకొండారెడ్డి, ఆలయ నిర్వహక కమిటీ సభ్యులు చేబ్రోలు వసంత కుమార్ వారికి సాదర స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు, అమ్మవారి భక్త బృందం ఉన్నారు.

త్వరలో వైసీసీ కనుమరుగు ఖాయం: నుడా చైర్మన్

నెల్లూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త – వైద్యం జగన్ మోహన్‌రెడ్డి జైలుకెళ్లిన వెంటనే వెస్సార్ కాంగ్రెస్ పా ర్టీ కనుమరుగవ్వడం ఖాయమని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివా సు లురెడ్డి అన్నారు. 16వ డివిజన్లోని గుర్రాల మడుగు సంఘంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ఆయన ఆప్యాయంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను తెలుసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరాతీవారు. స్థానకంగా ఓ మమిళ దోసెలుపోస్తుండగా.. అక్కడికి వెళ్లిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి దోసెలు పోసి అందరిని ఆశ్యర్య పరిచారు. నిత్యవసర ధరలు అందుబాటులో ఉండడంతో ప్రతి సామాన్యుడు మూ డు పూటలా తినగలుగుతున్నారని కోటంరెడ్డి అన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టేశారని మం డిపడ్డారు. చంద్రబాబు నాయుడు సమర్థత దక్షిత వల్లే ఒకటో తేదీ కల్లా పెన్షన్లు క్రమం తప్పకుండా ఇస్తున్నా మని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ సానుభూతి పరులకే పెన్షన్లు వచ్చేవని, ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం పెన్షన్లు అందజేస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నూరుశాతం పూర్తి చేసేందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని స్పష్ట ంచేశారు. అభివృద్ధినిరంతరం అడ్డుకుంటున్న జగన్‌మోహన్‌రెడ్డి త్వరలోనే జైలుకెళ్లడం ఖాయమని కోటంరెడ్డి జోస్యం చెప్పారు. గత ప్రభుత్వంలో అక్రమాలు అవినీతిచేసిన వారందరూ ప్రస్తుతం జైల్లోఉన్నారని, తర్వాత జగన ్‌మోహన్‌రెడ్డి వంతెనని ఆయన అన్నారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధ్యక్షుడు పి.సాయిరాం, కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పి.మస్తానయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి రాజు,ఎస్‌కే హనీఫ్, ఎం.మురళి, మోహన్, బూత్ కన్వీనర్ ఎం.మంజుల, సీహెచ్ నాగమణి, సీహెచ్ శాంతమ్మ, పి.రవికుమార్, ఎస్‌కే గౌస్‌భాషా, ఈ.సతీష్, జే.కృష్ణ, కే.పద్మ, క్రాంతి,జే.గురు కృష్ణ, ఎస్‌కేఅహ్మమద్, పి.ఎలీసమ్మ, తోట మల్లి, యనమల నిరంజన్, మధు నాయుడు, ఎస్‌కే సమీరా, స్థానిక టీడీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

95 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

కోవూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త : కోవూరు మండ ్‌లంలోని అన్ని గ్రామాల్లోబుధవారం పింఛన్ల పంపిణీ 7 గంటలకే ప్రారంభం అయిందని, ప్రస్తుతానికి 95 శాతం పూర్తిచేయడం జరిగిందని ఎంపీడీవో శ్రీహ రిరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన కోవూరు మం డలం కోవూరు గ్రామంలో జరుగుతున్న పింఛన్ల పం పిణీ కార్యక్రమాన్ని పరిశీలించి పలువురు వృద్ధులతో స్వయంగా మాట్లాడారు. పింఛన్ల పంపిణీ చేసే గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి పంఛన్ల పంపిణీ చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే కురగొండ్ల రామకృష్ణకు చెన్ను సత్కారం

రావూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త : వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణను బుదవారం రావూ రు మండల తెలుగుదేశం పార్టీ యువనేత చెన్ను అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకోని శాలువా కప్పి సత్కరించారు.విజయదశమి సందర్భంగా ఎమ్మె ల్యేను కలసిన చెన్ను అశోక్ రెడ్డి ఆయనకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి విజయ దశమి శుభాకాం క్షాలను తెలిపారు. ఈయన వెంట నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, మాలేపాటి వెంకటరమణా రెడ్డి తదితరులున్నారు.

ఫించన్ నాలుగువేలు చేసిన ఘనత చంద్రబాబుదే

సంక్రాంతిపల్లి(రావూరు), అక్టోబరు 1, ప్రభాతవార్త : ఫించన్‌లను రూ. 4వేలు చెసిన ఘనత కూటమి ప్రభుత్వంలోని తెలుగుదేశం పార్టీ ఆధినేత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని రావూరు మండల తెలుగుదేశం పార్టీ యువనేత చెన్ను అశోక్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి సూచనలతో బుదవారం ఆయన సంక్రాంతిపల్లిలలో రావూరు సొసైటీ మాజీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డితో కలసి ఎన్టీఆర్ భరోసా ఫించన్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్టంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధులకు, వితంతువులకు, ఫించన్ రూ. 4 వేలు అందించి వారి ఇంటిలో పెద్ద బిడ్డగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి మన్ననలు అందుకుంటున్నారని ఆయన తెలిపారు. అనంతరం ఆయన రావూరు ఆరుంధతీయ వాడలో కూనిపోగు కన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఫించన్‌ల పంపిణీలో పాల్గొని పించన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అట్ల కవిత, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, మాలేపాటి వెంకటరమణా రెడ్డి, బోజ్జనపల్లి సర్పంచ్ ఏటూరు నాగభూషణం రెడ్డి, పఠాన్ ఛాన్ బాషా, సికిందర్, సమయం ప్రసాద్, చిలువూరు వెంకరమణమ్మ, ఆవుల చెంచయ్య యాదవ్, లక్కాకుల విజయభాస్కర్, ఖాధర్ భాషా, తాతిరెడ్డి బాలకృష్ణా రెడ్డి,సచివాలయం సిబ్బంది తదితరులున్నారు.

స్వచ్ఛ ఆంధ్రలో బాగంగా చెత్త బుట్టలు పంపిణీ

పంగిలి (రావూరు), అక్టోబరు 1, ప్రభాతవార్త : స్వచ్ఛ ఆంధ్రలో బాగంగా బుదవారం రావూరు మండలంలోని పంగిలి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆదేశం మేరకు, రావూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకు లు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, యువనేత చెన్ను అశోక్ రెడ్డిల పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ కూకటి లక్ష్మీ దేవమ్మ ఇంటింటింకి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు చెత్తను ఎక్క డపడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టలలో వేసి పంచాయితీ బండ్లు వచ్చినప్పుడు అందులో చెత్తను వేసి పంచాయితీ పరిశుభ్రంగా వుండేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల బిసి నాయకుడు కూకటి పెంచలయ్య, పలువురు లబ్దీదారులు, సచివాలయం సిబ్బంది వున్నారు.

వెలగపాడు ఎంపిటిసిన పరామర్శించిన బొల్లినేని

కలిగిరి, అక్టోబరు 1, ప్రభాతవార్త : కలిగిరి మండలం వెలగపాడు పంచాయితీ, కమ్మవారి పాళెంకు చెందిన యంపిటిన సభ్యులు గాలి రమణయ్యను బుదవారంఉదయగిరి మాజీశాసనసభ్యులు, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావుపరామర్శిం చారు. కాగా రమణయ్య తల్లిగారు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న బొల్లినేని ఇంటికి వెళ్లి మృతురాలి కుటుంబ సబ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

గొంగటి దీప్తి గంధపు నలుగులో పాల్గొన్న ఎమ్మెల్యే

వింజమూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త మండల కేంద్రంలోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్ నందు నందు తెలుగుదేశం పార్టీ మం డల మాజీ కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి సంపూర్ణ దంప తుల కుమార్తె దీప్తి గంధపు నలుగు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ హాజరై నవవధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. దీప్తి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, పలువురు కూటమి నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల ఎంపిడిఒగా అలీషా బాబు బాధ్యతలు స్వీకరణ

చేజర్ల అక్టోబర్ 1 ప్రభాతవార్త చేజర్ల మండలం నూతన ఎంపిడిఒగా ఎ.అలీషా బా బు బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సాధారణ బదలీలలో భాగంగా బాపట్ల నుండి చేజర్ల మండలానికి బదలీపై రావడం జరిగిందన్నారు. ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికి శుబాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు మం డల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రజల సమస్యలు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

నేడు నెల్లూరులో స్వదేశీ ఉత్పత్తుల స్టాళ్ల ఏర్పాటు

నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త భారతీయ జనతా పార్టీ తొలి నుంచి స్వదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. దేశ వ్యాప్తం గా స్వదేశీ ఉత్పత్తులను వినియోగిస్తే, ఆర్థిక రంగం మరింత బలపడుతుం ద న్న విశ్వాసంతో ముందుకెళ్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలను అను సరిస్తూ నెల్లూరులోగురువారం అక్టోబర్ 2, గాంధీజయంతిని పురస్క రించుకుని బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వదేశీ ఉత్పత్తుల అమ్మకాల స్టాళ్లను గాంధీ బొమ్మ సెంటర్లో ఏర్పా టు చేయనున్నారు. జిల్లాలో ప్రాచుర్యం పొందిన వెంకటగిరి జరీ చీరలు, పాటూరు చేనేత చీరలు, ఆప్కో వస్త్రాలు, ప్రపంచ వ్యాప్త ప్రాచుర్యం పొందిన పతాంజలి ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. గురు వారం వీటి అమ్మకాలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రోజంతా జరగనున్నాయి. నెల్లూరు జిల్లాలో, రాష్ట్రంలో తయారు చేస్తున్న ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేతలు విజ్ఞప్తి చేశారు.

పెన్షన్లు పంపిణీ చేసిన సోమిరెడ్డి

తోటపల్లిగూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త తోటపల్లిగూడూరు మం డలంలోని ఆములూరు గ్రామంలో బుధవారం సర్వేపల్లి శాసనసభ్య లు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వృద్దులకు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీచేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కూటమి నాయకు లు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కూటమి ప్రభుత్వం ప్రజలకు చెప్పిన వాగ్దానాలను నెరవేర్చుకుంటూ వస్తుందని ఆయన గుర్తు చేశారు. అలాగే మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వృద్దులకు, వితంతువులకు 4వేల రూపాయల పెన్షన్ అలాగే విక లాంగులకు రూ.6వేలు పెన్షన్, శాశ్వతంగా అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు రూపాయలు పెన్షన్ అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం ఒక కూటమి ప్రభుత్వం మాత్రమేనని ఆయన తెలిపారు. ఒక పెన్షన్ విషయమే కాకుండా పేద ప్రజలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడి పించి వారికి అన్ని రకాలుగా ప్రభుత్వం తరుపున అందాల్సిన సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలను అన్ని రకాలుగా ఈ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన తెలిపారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద కంపెనీలను మన రాష్ట్రానికి తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ ము ఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అలాగే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమపడుతున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రాష్ట్రానికి పెట్టుబడులు రావడం ఎంతో అవసరమని అది గుర్తించి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేందుకు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు తెచ్చేందుకు కూటమి నాయకులు చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటికే లక్షల కోట్లలో పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని, అది జీర్ణించుకోలేక కొంత మంది కొన్ని పార్టీల నాయకులు విమర్శలు చేస్తున్నారని, అది మంచి పరిణామం కాదని విమర్శించే పార్టీల నాయకులకు ఆయన హితవు పలికారు. పింఛన్లు పంపిణీ అనంతరం గ్రామంలోని ఆములూరమ్మ దేవాలయంలో దసరా సందర్భంగా జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆయనతో పాటు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ప్రత్యేక పూజలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పన్ను తగ్గింపుతో ప్రజా సంక్షేమం : ఎమ్మెల్యే

వింజమూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త పన్ను తగ్గింపుతో సంక్షేమం ప్రజల ఆర్థికాభివృద్ధికి సోపానమ

8 న జొన్నవాడ ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకారం

బుచ్చి అక్టోబర్ 1 ప్రభాతవార్త మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో నూతన ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు నూతన చైర్మన్ అశోక్‌రెడ్డి తెలిపారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆశీర్వాదంతో ట్రస్టుబోర్డు నియామకం జరిగిందని ఆయన తెలిపారు. తమకు ఇచ్చిన 2 సంవత్సరాలు పదవి కాలంలో ఆలయ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. ఎక్స్‌అఫిషియా సభ్యులుగా ఆలయ ప్రధాన అర్చకులు గంగా ప్రసాద్‌ని నియమించడం జరిగిందని ఆలయ ఇఒ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. 1.7.2024 తాను బాధ్యతలు స్వీకరించనప్పటి నుండి ఇప్పటి వరకు ఆల యంలో భక్తు లు సమ ర్పించిన కానుకలు 2 కోట్లా 6 లక్షల 4 వేల 5 33 రూపా యాలు ఫిక్స్‌డ్ టిపాజిట్ చేయడం జరి గిందని అన్నా రు. ఫిక్సిడ్ డిపా జిట్‌పై వచ్చే వడ్డీ మాత్రమే వాడు కోవల్సి వుం టుం దనిఅన్నారు. కోవూరు శాస నస బ్యులాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్య క్రమంలో ఆయన వెంట ఆలయ నూతన పాలక మండలి చైర్మన్ అశోక్ రెడ్డి, నూతన సభ్యులు శివరామకృష్ణా తదితరులున్నారు

సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్స్‌పై అవగాహన ర్యాలీ

సైదాపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త మండల కేంద్రమైన సైదాపురంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌పై బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక సొసైటీ కార్యాలయం నుంచి బస్టాండ్ ప్రాంతం వరకు వ్యవసాయాధికారులు కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన తెలుపుతూ ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినందున వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్ దానికి సంబంధించిన వస్తువులు, ఎరువులు తదితర వ్యవసాయ శాఖ వస్తు వులపై జీఎస్టీ 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం జరిగిందని, దీంతో రైతులకు చాలా మేలు కలుగుతుందని అగ్రికల్చర్ ఏడీఏ బి.శ్రీదేవి, మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు కొండూరు సుబ్రహ్మణ్యంరాజు, పెమ్మసాని దిలీప్ చౌదరి, రాజశేఖర్‌రాజు, రమణయ్య నాయుడు, కేపీ రాజు, శ్రీనివాసులునాయుడు, దశయ్య నాయుడు, రాఘవరెడ్డి, దర్శివెంకటేశ్వర్లు, మేకలకృష్ణంనాయుడు, విజిల్‌రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో కన్యకా పరమేశ్వరి

కోవూరు,అక్టోబరు 1 ప్రభాతవార్త : కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి శరన్నవరాత్రులు సాంప్రదాయబద్ధంగా సాగుతున్నాయి. బుధవారం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి మాన్యాసపూరక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. అమ్మవారు బుధవారం శ్రీ రాజరాజేశ్వరి అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికిగు నుపూడి సుబ్రహ్మణ్యంశెట్టి జ్ఞాపకార్థం వారికుమారుడు వెంకట సుబ్బారావు- సుగుణమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ ఎస్. రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్‌బాబు, వెంకట సుబ్బయ్య,భక్తులుఉన్నారు.ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పలు సాంస్కృతిక నృత్య కార్యక్ర మాలు భక్తులను అలరింపజేశాయి.

మహిషాసుర మర్దని అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి

బుచ్చి అక్టోబర్ 1 ప్రభాతవార్త మండలంలోని పవిత్రపు ణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికా ర్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో అమ్మవారు మహి షాసుర మర్దని అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మ వారిని దర్శించుకున్నారు.తీర్థ ప్రసా దాలు అందజేశారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

మహిషాసుర మర్ధిని అలంకారంలో చాముండేశ్వరి

కోవూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త : కోవూరులోని బుద్ధివారి వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చాముండేశ్వరి మహాదేవి దేవస్థానంలో శరన్నవరాత్రుల దసరా ఉత్సవాల సందర్భంగా బుధవారం అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్క రించుకుని ప్రాత:కాలమునే అమ్మవారికి అభిషేక పూజలను కుంకుమ పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. పూల అలంకరణ దాతగా పి. శ్రీనివాసులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. దేవాంగ సంక్షేమం సంబంధించిన సభ్యులు అధిక సంఖ్యలో ఉన్నారు. అమ్మవారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా కన్నులపండువగా సాగింది.

ఆకట్టుకున్న బొమ్మల కొలువు అమ్మవారి దసరా ఉత్సవాల సందర్భంగా దేవాంగ సంక్షేమ సంఘం ప్రత్యేకంగా చొరవ తీసుకుని బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ఈ బొమ్మల కొలువు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. నెల్లూరుకు చెందిన శారద క్రియేషన్స్ వారిచే ఈ బొమ్మల కొలువును అత్యంత వైభవంగా అందరికీ ఆకట్టుకునే రీతిలో ఏర్పాటు చేయడం గమనార్హం.

నాగవరపమ్మ దీవెనలతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

కోవూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త : కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మకుశ్రీ రామలింగ చాముండేశ్వరి మహాదేవి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి చీర, సారెలను తీసుకవచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవత నాగవరపమ్మరామలింగ చాముండేశ్వరి మహాదేవి చల్లనిచూపు కోవూరు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్తలు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డితో పాటు మల్లికార్జున్‌రెడ్డి, పసాద్ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, సీడీపీవో శారద, పడుగుపాడు సొసైటీ చైర్మన్ నాగారెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, గ్రామ సర్పంచ్‌లు విజయ, అమరావతి, ఇంతా మల్లారెడ్డి, తాడిపర్తి విజయారెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, పిచ్చిక మధుసూదన్‌రావు, బెల్లంకొండ విజయ్‌కుమార్, గుత్తి వెంకయ్య, చింతలపూడి పెంచలయ్య, పురుషోత్తం, శ్రీనివాసులు, దాసరి మురళి, శివకుమార్, భక్తులు ఉన్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఐలాండ్ పరిశీలించిన కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 1,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక మూ లాపేట మున్సిపల్ బాలికల ఉ న్నత పాఠశాలలో జరుగు తు న్న నిర్మాణ పనులను అధి కారులతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. పాఠశాలలో అభివృద్ధి పనులను నిర్దేశించిన సమయంలోపు నాణ్యతతో పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం కూడలిలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం ఐలాండ్ ప్రాంతాన్ని కమిషనర్ సందర్శించి, ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని, ఐలాండ్ చుట్టుపక్కల ఆక్రమణలు గురికాకుండా, రోడ్డు వెంబడి ఎలాంటి దుకాణాలను ఏర్పాటు చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

బొమ్మల కొలువు- సాంప్రదాయాలకు నెలవు

బుచ్చి అక్టోబర్ 1 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం కోనేటి మిట్ట ప్రాంతంలో నేలనూతల శైలజ వాళ్ళ ఇంట్లో ప్రతి సంవత్సరం లాగే ఈ దశరాకు తొమ్మది రోజులు కొలువు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తొమ్మిది రోజు లు సాయంకాలం పూట ఆడవాళ్ళం దరు కలిసి లలితా పారాయణం చేసి భ క్తి పాటలతో పేరంటాలు చేస్తారు. శైలజా మాట్లాడుతుఈ సాంప్రదాయం గత 80 సంవత్స రా ల నుండి వస్తుందని ఆమెతెలిపారు.ఈ కొలువుతో కొన్నిబొమ్మ లు,50 ,60,70 సంవ్సరాలు మట్టి బొమ్మలున్నాయని తెలిపారు. ఈ నవరాత్రులు బొమ్మల కొలువుతోపాటు అమ్మవారి కలశాన్ని ఏర్పాటు చేసి పూజలు చేస్తామని తెలిపారు

మహిషాసుర మర్ధిని అలంకారంలో రాజరాజేశ్వరి

కోవూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త : పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవస్థానంలో నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నా యి.బుధవారం ప్రాత:కాలమునే అ మ్మ వారికి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్‌శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం,లలితా సహ్ర సనామ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు.బుధవారం అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకారంలో భక్తు లకు దర్శనమిచ్చారు. పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దేగపూడి ప్రసూనమ్మ, కుటుంబ సభ్యులు వెంకటవి న్ని,పార్థసారధిరెడ్డిలు వ్యవహరించారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలుఆలూరు శ్రీనివాసులురెడ్డి,అనిల్‌కుమార్‌రెడ్డి,డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, ఉన్నారు.

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

కావలి, అక్టోబర్ 1, ప్రభాతవార్త : చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిలిచే విజయదశమి పర్వదినం ప్రజలందరికీ శుభాలు కలిగించాలని బుధవారం కావలి ఎమ్మెల్యే ఆకాంక్షించారు.కావలి నియోజకవర్గం ప్రజలందరికీ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలియ జేసారు.విజయదశమి పండుగ అంటేనే అసత్యం మీద సత్యం,ఆదర్మం మీద ధర్మం,అజ్ఞానం మీదజ్ఞానం, చెడుపైమంచి సాధించే విజయానికి సంకేతమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధిపథంలో ముందుకు సాగాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారాలోకేష్‌పై అమ్మదయ మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాలలో ధైర్యం,ధర్మం,నిజాయితీ, మానవత్వంఎల్లప్పుడూ వెల్లివిరియాలనిఆయనఅన్నారు. ప్రతిఇల్లు ఆనందం, సౌభాగ్యం, ఆరోగ్యం,ఐశ్వర్యంతో తులతూగాలని కోరారు.

కుబేర కుంకుమ అలంకారంలో రామలింగ చాముండేశ్వరి

కోవూరు, అక్టోబరు 1 ప్రభాతవార్త : కోవూరులోని బుద్ధివారి వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో ప్రధాన అర్చకులు వట్టిపల్లి రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారు కుబేర కుంకుమ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా సజ్జా అరుణ్, సురేష్ , సజ్జా శ్రీనివాసులు, బుద్ధి భీమేశ్వరరావు, పముజుల సుబ్రహ్మణ్యంలు వ్యవహరించారు. ఈ సందర్భంగా భక్తులందరికీ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిచ్చిక మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌రావు, భక్తులు ఉన్నారు.

మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు

బుచ్చి, అక్టోబర్ 1, ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని కాశీపాళెంలో శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు మోహిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా తన్నీరు నరసింహారావు, సరోజనమ్మ, అండ్ సన్స్, తన్నీరు పెంచలరావు బ్రదర్స్, పూలంగి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీవెంకటేశ్వర మార్కెండే య వారి చే కోలట ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాలను ఆలయ అధ్యక్షులు బండారు వేణుగోపాల్ శ్రేష్ఠి,దేవస్థానం పాలక వర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు సరాబు సీతయ్య, మొగళ్లూరి వెంకటశేషయ్య, తిరివీధి రాధాకృష్ణయ్య, అధ్యక్షులు బండారు వేణుగోపాల్,ఉపాధ్యాక్షులు గాదంశెట్టి శ్రీనివాసులు, చిన్ని వెంకట రమణయ్య (సివిఆర్) కార్యదర్శి సరాబు వెంకటనాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులు కూరపాటి శశికుమార్,బల్లాని వెంకటరామయ్య, కోశాధికారి అమర్తలూరు రాజా రమేష్, ఉపకోశాధికారి సరాబు నాగేంద్ర ప్రసాద్ ,కమిటి సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.